తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
www.janamsakshi.org
గురువారం,11.07.2024
పేజీలు : 08

# గుట్టుగా గుట్కా దందా..



**మూడు పువ్వులు.. ఆరు కాయలుగా వ్యాపారం**

**సుల్తానాబాద్‌లో గుట్టు చప్పుడు విక్రయాలు**

**'మామూలు'గానే తీసుకుంటున్న అధికారులు**

**సుల్తానాబాద్,జూలై 10(జనంసాక్షి) :** తెలంగాణ ప్రభుత్వం నిషేధించిన గుట్కా అంబారు విక్రయాలు సుల్తానాబాద్ మున్సిపల్ తో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్నారు. గతంలో ఎమ్మార్పీ రేట్లకే విక్రయించే వ్యాపారులు ప్రభుత్వం గుట్కా అంబారులను నిషేధించడంతో ఒక్కసారిగా బ్లాక్ మార్కెట్లో విక్రయాలు చేస్తూ 10 రూపాయలు ఉన్న అంబర్ ప్యాకెట్ కు 100 వరకు తీసుకుంటూ విక్రయిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇకపోతే కిరాణం వ్యాపారులు కొంతమంది సిండికేట్గా ఏర్పడి ఈ వ్యాపారాన్ని కొనసాగిస్తూ లక్షలాది రూపాయలు దొడ్డి దారిన ఆర్జిస్తున్నారు. కూలి నాలి చేసుకునే వారికి అధిక ధరలకుఅంబార్ గుట్కా రహస్యంగా విక్రయిస్తున్నట్లు బహిరంగంగానే విమర్శలు వినిపిస్తున్నాయి. ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం గుట్కా అంబారు వంటి వాటిని ప్రమాదకరమైన వస్తువులుగా చిత్రీకరించి నిషేధించిన వ్యాపారులు మాత్రం ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ఈ అక్రమ వ్యాపారం ద్వారా తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరుకాయలుగా కొనసాగిస్తున్నారు. క్రయవిక్రయాలపై నిఘ ఏర్పాటు చేసి చర్యలు చేపట్టితే ఇలాంటి బ్లాక్ మార్కెట్లో విక్రయించే అంబార్ గుట్కా వంటి నిషేధిత వస్తువులను విక్రయించటం కొంతవరకు ఉపశమనం కలుగుతుందని పలువురు ప్రజలు కోరుకుంటున్నారు.

# ప్రజా సమస్యలపై పోరాటం

**బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జి పుట్ట మధు**

కమాన్ పూర్, (జనంసాక్షి) : ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తూ.. వాటి పరిష్కారం కోసం బీ. ఆర్. ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని మంథని నియోజకవర్గం బీ. ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పిలుపునిచ్చారు. పెద్దపల్లి మండలంలోని దేవునిపల్లెలో బీ. ఆర్. ఎస్ నాయకులు, కార్యకర్తల ప్రత్యేక సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మంథని నియోజకవర్గంలోని ప్రతి మండలంలో, ప్రతి గ్రామంలో బీ. ఆర్. ఎస్ పార్టీ శ్రేణులు ప్రజలు ఈ ప్రభుత్వం హయాంలో ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అనే వివరాలు ప్రత్యేక్షంగా తెలుసుకుంటూ వాటిని పరుస్కరించే విధంగా కార్యాచరణ ప్రకారంగా ముందుకు సాగాలని సూచించారు. అధికారం ఎవ్వరికి శాశ్వతం కాదని గుర్తేరుగాలన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యాంగా బీ. ఆర్. ఎస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్నా పదేండ్ల పాటు నిర్వీరమంగా కృషి చేసిందన్నారు. అధికారం మార్పిడితో కొందరు నాయకులు పార్టీని వీడి అధికారం పార్టీకి చేరారని ఎలాంటి ఆందోళన చెందాల్సిన పరిస్థితి లేదన్నారు. ప్రజలు కాంగ్రెస్ నాయకుల మాయ మాటలకు మభ్యపడినారాన్నారు. త్వరలోనే వాస్తవం ఏమిటో ప్రజలే తెలుసుకుంటారన్నారు.

మిగతా 2లో..





# గ్రీన్ ఎనర్జీని ప్రొత్సహించాలి

**డివిజన్లలో సోలార్ వీధిలైట్ల ఏర్పాటును జీఎం చింతల శ్రీనివాస్**

**గోదావరిఖని, జనంసాక్షి :**ఆర్‌జీ-1 ఏరియాలోని సింగరేణి ఓసి-5 ప్రభావిత ప్రాంతంలో 10,11,12 డివిజన్లలో రాత్రి పూట వీధిలైట్లు లేక అందకారం నెల కొనడంతో జీఎం సీఎండీ ఎన్.బలరాం ద్వారా అనుమతి పొంది 10,11,12 డివిజన్‌లకు ఏర్పాటు చేసిన సోలార్ లైట్‌లను చింతల శ్రీనివాస్ పర్యవేక్షిం చారు. ఈ సందర్భంగా వీధిలైట్లు ఏర్పాట్లు మౌలిక వసతులు కల్పించిన సహకరించిన సింగరేణి యాజమాన్యం, జీఎం డివిజన్ కార్పొరేటర్స్ కృతజ్ఞతలు తెలిపారు. ఆంజనేయ ప్రసాద్,పర్యావరణ పరిరక్షణ అధికారి ఎం.వీరారెడ్డి ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్, ఉమేష్ జూనియర్ ఇన్స్పెక్టర్, 10వ డివిజన్ కార్పొరేటర్ అడ్డాల గట్టయ్య,11వ డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్విని పెద్దెల్లి ప్రకాష్,12వ డివిజన్ కార్పొరేటర్ బొడ్డు రజిత, బొడ్డురవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ జనక్‌ప్రసాద్‌కు చైర్మన్ పదవి ..

# శుభాకాంక్షలు తెలిపిన మంత్రి, ఎమ్మెల్యే

**గోదావరిఖని, జనంసాక్షి :**మినిమమ్ వేజ్ బోర్డ్ చైర్మన్‌గా నియమితులైన జనక్ ప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్.బుధవారం రోజున హైదరాబాదులోని లేబర్ కమిషనర్ ఆఫీస్‌లో సింగరేణి కార్మిక నాయకులు,ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు బి.జనక్ ప్రసాద్‌ను మినిమం వేజ్ బోర్డు చైర్మన్‌గా నియమించిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబుతో పాటు రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్‌ఠాగూర్ మర్యాదపూర్వకంగా కలిసి వారిని సన్మానించిన,అనంతరం పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా



ఎమ్మెల్యే రాజ్‌ఠాగూర్ మాట్లాడుతూ రామగుండం పారిశ్రామిక ప్రాంత కాంగ్రెస్ పార్టీ సీనియర్ సింగరేణి

మిగతా 2లో..

# సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు



- ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు
- వైద్యుల సూచనలు పాటించాలి
- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

**పెద్దపల్లి,జూలై 10(జనంసాక్షి) :** సీజనల్ వ్యాధులు నియంత్రణకు తగిన చర్యలు తీసుకుంటున్నామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేట గ్రామస్థులు గ్రామాల్లో జ్వరాలు ప్రబాలుతున్నాయని మంగళవారం ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా స్పందించి వైద్య, పీఆర్ అధికారులతో కలిసి బుధవారం గ్రామాన్ని సందర్శించారు. ప్రజలకు విష జ్వరాలు రావడానికి గల

మిగతా 2లో..

# విద్యార్థుల రక్షణే ప్రథక కర్తవ్యం

**బస్సు ప్రమాదాలు జరగకుండా విద్యాసంస్థలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి**

**కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఎస్పీ సింధు శర్మ**





కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 11 (జనంసాక్షి):కామారెడ్డి జిల్లా లోని విద్యా సంస్థల బస్సు డ్రైవర్లకు,యాజమాన్యాలకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ జిల్లాలో ఈ సంవత్సరం స్కూల్ బస్సు ప్రమాదాలు జరకుండా డ్రైవర్లు, యాజమాన్యం తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లా సూపరింటెండ్ ఆఫ్ పోలీస్ సింధు శర్మ మాట్లాడుతూ జిల్లాలో గత మూడు సంవత్సరాలలో స్కూల్ బస్సు ప్రమాదాలు తక్కువగా జరిగినవని, ఈ సంవత్సరం స్కూల్ బస్సు ప్రమాదాలు జరకుండా డ్రైవర్లు, యాజమాన్యం తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. స్కూల్ వద్ద పిల్లలు రోడ్డు దాటునపుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.జిల్లా రవాణా అధికారి కే. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 98% బస్సులు ఫిట్నెస్ చేసుకున్నాయని, స్కూల్ బస్సు ప్రమాదాలు జరకుండా డ్రైవర్లు, యాజమాన్యం తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమములో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, విశిష్ట అతిథిగా జిల్లా సూపరింటెండ్ ఆఫ్ పోలీస్ సింధు శర్మ, అతిథిగా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, రవాణా శాఖ సిబ్బంది జె.శ్రీనివాస్, ఆర్. నాగలక్ష్మి, బిక్షపతి, విక్రమ్, రజనీబాయి, సామ్ రిచర్డ్స్, అఫ్రోజుద్దీన్, కానిస్టేబుల్స్, హె?మ్ గార్డ్స్ మరియు 200 మంది స్కూల్ బస్సు డ్రైవర్లు, స్కూల్ యాజమాన్యాలు పాల్గొన్నారు.

## కేకే క్యాపిటల్స్ ఇన్వెస్ట్‌మెంట్స్ అధినేతకు సన్మానం..



గోదావరిఖని, జనంసాక్షి : ప్రముఖ కేకే క్యాపిటల్స్ ఇన్వెస్ట్‌మెంట్స్ అధినేత కోట కుమార్‌ను సన్మానించారు. ఇటీవల హైదరాబాద్ రవీంద్రభారతిలో యువ వ్యాపారవేత్త..స్ఫూర్తి అవార్డు అందుకున్న కోట కుమార్‌ను స్వీట్ తినిపించి శాలువా కప్పి సత్కరించిన సామాజిక స్వచ్ఛంద సేవకులు..దళిత రత్న డాక్టర్ దేవీ లక్ష్మీనరసయ్య. రాదండి శ్రీనివాస్.కోట కుమార్ అక్షర స్కూల్ స్థాపించి చాలామంది పేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించడం,ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం,హాస్పటల్లో ఉన్నవారిని తనవంతు సహాయం అందించడం, సేవాభావంతో మరింత ఉన్నత శిఖరాల అందుకోవాలని, మరింత అభివృద్ధి చెందాలని కోరారు.

## సీఎండీ బలరాంనాయక్‌ను కలిసిన ఐఎన్‌టీయూసీ నేతలు..



**రామగిరి, జనంసాక్షి :** సీఎండీ బలరాం నాయక్ మర్యాదపూర్వకంగా కలిసిన ఐఎన్‌టీయూసీ కాంట్రాక్ట్ కార్మికుల మండల అధ్యక్షుడు ఉడుత శంకర్ యాదవ్, ఐఎన్‌టీయూసీ కాంట్రాక్ట్ కార్మికుల జిల్లా జనరల్ సెక్రెటరీ బండ కిరణ్‌రెడ్డి,ఐఎన్‌టీయూసీ కాంట్రాక్ట్ కార్మికుల ఉపాధ్యక్షుడు మల్లూరి మల్లారెడ్డి బుధవారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో కలిశారు. పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై మాట్లాడారు.కాంట్రాక్ట్ కార్మికుల మండల అధ్యక్షుడు ఉడుత శంకర్ యాదవ్, కాంట్రాక్ట్ కార్మికుల జిల్లా జనరల్ సెక్రెటరీ బండ కిరణ్ రెడ్డి, కాంట్రాక్ట్ కార్మికుల ఉపాధ్యక్షుడు మల్లూరి మల్లారెడ్డి కాంట్రాక్ట్ కార్మికులకు అనిస్కిల్ వేతనాలు ఇస్తున్నారని తెలిపారు.సెమిస్కిల్ వేతనాలు ఇవ్వాలని కోరారు.కాంట్రాక్ట్ కార్మికులకు పెనాల్టీ తీసేయాలని కార్పొరేట్‌కు ఫోన్ చేసి చెప్పారు.

### సింగరేణి నర్సరీని సందర్శించిన అదనపు కలెక్టర్



**రామగిరి, జనంసాక్షి :** సింగరేణి రామగుండం-3 ఏరియాలోని సెంటిన రీకాలనీనర్సరీని అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ సందర్శించారు.నర్సరీకి విచ్చేసిన అదనపు కలెక్టర్ ఆర్.జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకరరావు శాలువాతో సత్కరించి, మొక్కను అందజేసి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా నర్సరీలో పెంచుతున్నటువంటి వివిధ జాతుల మొక్కల గురించి, ఏరియాలో వివిధ కార్యక్రమాలలో భాగంగా నాటిన మొక్కల గురించి తెలియజేసి, ఈ సంవత్సరంలో సుమారుగా 1,75,000 మొక్కలను నాటనున్నామని తెలిపారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా సింగరేణి సంస్థ నిర్వహిస్తున్నవంటి వివిధ కార్యక్రమాలను వారికి తెలియజేశారు. అనంతరం అదనపు కలెక్టర్ నర్సరీ ఆవరణలో మొక్కను నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉధృతంగా చేపడుతున్న మొక్కలు నాటే కార్యక్రమం ఇతరులకు ఆదర్శంగా ఉందని, ఇదే ఒరవడిని కొనసాగించి జిల్లాకు కేటాయించిన లక్ష్యంతో పాటు సింగరేణి లక్ష్యాన్ని పూర్తిచేయాలని కోరారు.ఫారెస్ట్రీ డీజీఎం బానోత్ కర్ణతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ కృత్రిమ అవయవాల పంపిణీ..

**పేదవారిని ఆదుకోవడంలో లయన్స్ క్లబ్‌కు సాటిలేరు..**
**- డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎన్.వెంకటేశ్వర్‌రావు..**

**గోదావరిఖని, జనంసాక్షి :** లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం ఆధ్వర్యంలో బుధవారం గోదావరిఖని లయన్స్ భవన్‌లో ఉచితంగా కృత్రిమ అవయవాల పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా డిస్టిక్ గవర్నర్ ఎన్.వెంకటేశ్వర్‌రావు హాజరై అభాగ్యులు, బాధితులకు కృత్రిమ అవయవాలు అందించారు.లయన్స్ క్లబ్ అధ్యక్షులు పి.మల్లికార్జున్, సెక్రటరీ వి.ఎల్లప్ప, ట్రెజరర్ పి. గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారుఆయన మాట్లాడుతూ రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో గ్రామాలు, వీధులే కాకుండా ఎక్కడైనా నిరుపేదలు ఉన్నా..వారిని ఏ విధంగా ఆదుకోవాలనే ఆలోచనతో రామగుండం లయన్స్ క్లబ్ ముందుకు



పోతుందన్నారు.అలాగే నిత్యం అన్న ప్రసాదం, ఉచిత కంటి ఆపరేషన్లు తదితర సేవలతో పాటు కాళ్లుచేతులు కోల్పోయిన బాధితులకు కృత్రిమ అవయవాలు పంపిణీ చేయడంలో రామగుండం లయన్స్ క్లబ్ సేవా భావం,సేవా దృక్పథం జిల్లాకే ఆదర్శం అని డిస్ట్రిక్ట్ గవర్నర్ కొనియాడారు. సీనియర్ లయన్స్ సభ్యులు గంగాధర్, రామస్వామి, చక్రవర్తి, శరత్‌బాబు, ఆంజనేయులు, డాక్టర్ వెంకటేశ్వర్లు, మనోజ్‌కుమార్ అగర్వాల్, బేని గోపాల్‌త్రివేది, లయన్ మహిళలు బంక కళావతి, కజంపురం జయప్రద, మనిషాఅగర్వాల్, ఉమా రాణి తదితరులు పాల్గొన్నారు.



## డీఎస్‌కు నివాళులు

**ఎడపల్లి(జనంసాక్షి):** కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ పీసీసీ అధ్యక్షులు డి శ్రీనివాస్ దశదినకర్మ సందర్భంగా బుధవారం ఎడపల్లి మండల బిజెపి నాయకులు హాజరై ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డి శ్రీనివాస్ మున్నూరుకాపు కుల సభ్యులకు పార్టీ అభివృద్ధి కోసం చేసిన సేవలను సైతం ప్రశంసించారు. బిజెపి బోధన్ అసెంబ్లీ ఇంచార్జ్ కూరెళ్ల శ్రీధర్, బిజెపి ఎడపల్లి మండల అధ్యక్షులు కోల ఇంద్రకరణ్, ప్రధాన కార్యదర్శితో పాటు బిజెపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

### గ్రూప్ 1 పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ



పెద్దపల్లి,జూలై 10(జనంసాక్షి) : గ్రూప్ -1 పోటీ పరీక్ష శిక్షణ కోసం జూలై 19 లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీస్ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర మైనార్టీ స్టడీ సర్కిల్, మైనార్టీ సంక్షేమ శాఖ గ్రూప్ 1 మెయిన్స్ పోటీ పరీక్షల కోసం మైనారిటీ కులాల అభ్యర్థులకు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించుటకు నోటిఫికేషన్ జారీ చేసిందని, ఇట్టి శిక్షణ తరగతులను అర్హులైన జిల్లా మైనారిటీలు ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, బుద్ధులు, జైనులు, పార్శీలు తమ దరఖాస్తులను జూలై 19లోగా తెలంగాణ రాష్ట్ర మైనార్టీ స్టడీ సర్కిల్ మూడవ ఫ్లోర్, జామియా నిజామియా కాంప్లెక్స్, గన్ ఫౌండ్రి, హైదరాబాద్ నందు సమర్పించాలని , జూలై 22 నుంచి శిక్షణా తరగతులు ప్రారంభ మవుతాయని, మరిన్ని వివరాల కోసం 040-23236112 ఫోన్ నెంబర్ నందు పని రోజులలో ఉదయం 10-30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సంప్రదించాలని జిల్లా మైనార్టీస్ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ ఆ ప్రకటనలో తెలిపారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

పెద్దపల్లి,జూలై 10(జనంసాక్షి) : మహిళలు అన్ని రంగాల్లో తమ పాత్రను పోషించి రాణించాలని మహిళా సాధికారత కోఆర్డినేటర్ దయా అరుణ తెలిపారు.బుధవారం మహిళా సాధికారత కోఆర్డినేటర్ దయా అరుణ పెద్దపల్లి లోని భవన నిర్మాణ కార్మికులకు మహిళా సాధికరత కేంద్రం ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బేటి బచావో బేటి పడావో యొక్క ముఖ్య ఉద్దేశ్యం వివరిస్తూ బాల్య వివాహాలను అరికట్టాలని, ఆడపిల్లల పట్ల వివక్షత చూపవద్దని తెలిపారు.బాల్య వివాహ నిషేధ చట్టం, చైల్డ్ హెల్ప్ లైన్, సఖీ సేవలు, సీనియర్ సిటిజన్స్, అత్యవసర సమయంలో అవసరమయ్యే హెల్ప్ లైన్




నెంబర్లు, సైబర్ క్రైమ్, ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు, స్టేట్ అండ్ సెంట్రల్ స్కీమ్స్, బ్యాంకు సర్వీసెస్, బడ్జెట్, పెట్టుబడి, సొంత వ్యాపారం, పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ జె.సుచరిత, ఫైనాన్షియల్ లిటరసీ ఎస్. సంధ్య, యజమానులు సతీష్ బాబు, వెంకటపతి, ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-1 మెయిన్స్ కు ఉచిత శిక్షణ దరఖాస్తులకు ఆహ్వానం

పెద్దపల్లి,జూలై 10(జనంసాక్షి) : గ్రూప్-1 మెయిన్స్ కు ఎంపికైన అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రవి కుమార్ బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి కరీంనగర్, పెద్దపల్లి , జగిత్యాల జిల్లాలకు చెందినఔత్సాహికులు నేటి నుంచి తమ దరఖాస్తులను వెబ్ సైట్ డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ, టీజీ బీసీ. స్టడీ సర్కిల్ సీగ్.గౌ.ఎన్ లో ఈ నెల 19వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 75రోజులపాటు నిర్వహించే శిక్షణ ఈ నెల22నమొదలవుతుందని,అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.5 లక్ష లోపు ఉండాలి.ఎంపికైన వారికి శిక్షణకాలంలో నెలకు రూ.5000 ఉపకార వేతనంఅందజేస్తారు.ఈ ఉచిత శిక్షణ హైదరాబాద్ సైదాబాద్ లోని టీజీ బీసీ స్టడీ సర్కిల్ (రోడ్ నం:8, లక్ష్మీనగర్) మరియు ఖమ్మంలోని టీజీ బీసీ స్టడీసర్కిల్ లలో అందజేస్తారు. మరింత సమాచారంకోసం 040-24071178 నంబర్ ను సంప్రదించాలని సూచించారు.

## బొంకూరి శంకర్ జన్మదిన వేడుకలు



**పెద్దపల్లి (జనంసాక్షి):** తెలంగాణ టీఎన్జీవో సంఘం ఆధ్వర్యంలో మంగళవారం టీఎన్జీవో అధ్యక్షుడు జేఏసీ చైర్మన్ బొంకూర్ శంకర్ జన్మదిన వేడుకలు కలెక్టరేట్ ఆవరణలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించారు.తెలంగాణ ఎన్జీవోల సంఘం కార్యదర్శి మేనేని సందీప్ రావు హాజరయ్యారు. వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారుసంఘం కార్యదర్శి సందీప్ కోశాధికారి శ్రీనివాస్ సత్యనారాయణ మహేందర్ రెడ్డి ప్రవీణ్ సురేష్ అంజి కొమురయ్య అనిత స్వప్న సునీత టీఎస్ ఎన్పీడీసీఎల్ సుదర్శన్ డిటీఓ కరుణాకర్ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు తూము రవీందర్ అధిక సంఖ్యలో ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై పోరాటం

బీ. ఆర్. ఎస్ ప్రభుత్వం హయాంలో ఇచ్చిన, ఇయ్యని హామీలు అమలు చేసిందన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తుందా.. ప్రజలే తమ గుండె మీద చెయ్యి వేసుకుని ఆలోచించాలని కోరారు. తెలంగాణ సాధనే లక్ష్యాంగా ఏర్పాటైన నాటి టీ. ఆర్. ఎస్ (నేటి బీ. ఆర్. ఎస్ ) తెలంగాణ ప్రజల ప్రయోజనం కోసం పోరాడుతుందాన్నారు. ఆంధ్రా పార్టీలు కానీ జాతీయ పార్టీలు కానీ మన తెలంగాణ ప్రజల ప్రయోజనం కోసం ఏనాడు కృషి చేసిన దాఖలాలు లేవన్నారు. రామేశ్వరం పోయిన శనేశ్వరం తప్పలేదు అన్న సామెత చందంగా.. ఇంకా ఆంధ్రా మూలాలతో ములాఖత్ అవుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ఆంధ్ర ఆధిపత్యంలో కొనసాగించే కుట్ర కొనసాగుతుందాన్నారు. ఏది ఏమైనా రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రంలో బీ. ఆర్. ఎస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి రావడం ఖాయం.. తథ్యం అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ బీ. ఆర్. ఎస్ మండల నాయకులు, నాయకురాళ్లు, గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

### కార్పొరేషన్ జనక్‌ప్రసాద్‌కు చైర్మన్ పదవి ..

కార్మిక నాయకులు జనప్రసాద్ రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని అలాగే మినిమం వేజ్ బోర్డు చైర్మన్‌గా నియమితులైన జనక్ ప్రసాద్‌కు హృదయపూర్వక హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంత్రివర్యులు శ్రీధర్‌బాబుతో పాటు రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్ ఠాగూర్, తదితర నాయకులతో పాటు అధికారులు పాల్గొన్నారు.

## చికెన్ సెంటర్ పై చర్యలేవి?

**పూసాల రోడ్డు చికెన్ సెంటర్ దుర్వాసనతో ప్రజలకు తప్పని ఇబ్బందులు**
**మున్సిపల్ కమిషనర్ ఆదేశాలు బే ఖాతారు**

సుల్తానాబాద్,జూలై 10(జనంసాక్షి) : పూసల రోడ్డులో నిర్వహిస్తున్న చికెన్ సెంటర్ దుర్వాసనతో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. ఇప్పటికే చికెన్ సెంటర్ యజమానికి ఆదేశాలు జారీ చేసిన పట్టించుకోని యజమాని ఇష్ట రాజ్యాంగ చికెన్ సెంటర్ ను నిర్వహించడంతో ఆ ప్రాంతంలో వ్యాపారులు , ప్రజలు, పాదాచారులు వచ్చే దుర్వాసన భరించలేక పోతున్నారు. ప్రక్కనే నివాసాలు ఉండడంతో వచ్చే దుర్గంధంతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గతంలో ఎన్నోసార్లు ఈ చికెన్ సెంటర్ దుర్వాసనపై ఫిర్యాదులు చేసిన పట్టించుకోక పోవడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా చికెన్ సెంటర్ నుండి వస్తున్న దుర్వాస పైతగు చర్యలు చేపట్టి ప్రజారోగ్యాలను కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు చొరవ చూపాలని కోరారు.

## సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు

కారణాలను అడిగి తెలుసుకుని వైద్యులతో మాట్లాడి నియంత్రణకు తగిన చర్యలు వెంటనే తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో వార్డుల్లో పర్యటించి జ్వరపీడితులను పరామర్శించి ధైర్యం చెప్పారు. పరిసరాలను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా రోగాలు దూరమవుతాయని తెలిపారు. ప్రజలు డాక్టర్ల సూచనలు పాటించాలని, ఇంటి పరిసరాలలో వృధా, వర్షం నీరు నిలువ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల నియంత్రణలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. పంచాయితీ అధికారులు పారిశుధ్యం, తాగునీటి క్లోరినేషన్ పై దృష్టిసారించాలని ఆదేశించారు. వ్యాధులు సోకినట్లు అనుమానితులుంటే వెంటనే ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులను సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# పాఠశాలలోఉపాధ్యాయులను నియమించాలి



## విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన

**సిరిసిల్ల టౌన్ జూలై 10 (జనం సాక్షి)** సిరిసిల్లలోని రాజీవ్ నగర్ మండల ప్రజా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించాలని స్థానిక కౌన్సిలర్ ఒగ్గు ఉమా రాజేశం జిల్లా విద్యాశాఖాధికారిని కోరారు. స్థానిక రాజీవ్ నగర్ జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించాలని కోరుతూ విద్యార్థుల తల్లిదండ్రులు ర్యాలీగా వెళ్లి జిల్లా కలెక్టరేట్ ముందు డీఈఓ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఒగ్గు ఉమా రాజేశం మాట్లాడుతూ పాఠశాలలో 324 మంది విద్యార్థులు ఉండగా అందులో ప్రాథమిక పాఠశాలలో 122 మంది ఉన్నత పాఠశాలలో 202 మంది విద్యార్థులు ఉన్నారని, 10 తరగతులు నడుస్తుండగా ఐదుగురు మాత్రమే ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించాలని అనేకసార్లు విద్యాశాఖ అధికారులకు వినతి పత్రం అందించడం జరిగిందని, అలాగే ప్రజా ప్రతినిధులకు సైతం వినతి పత్రాలు సమర్పించినా ఎలాంటి స్పందనలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇప్పటికైనా డీఈవో ఉపాధ్యాయులను నియమించాలన్నారు. డీఈవో రమేష్ స్పందిస్తూ గత వారం రోజులుగా జీఎస్టీ ల బదిలీలు జిల్లావ్యాప్తంగా జరిగాయని, ఉపాధ్యాయులను కొరత ఉన్న స్కూళ్లలో లోకి పంపించడానికి సన్నాహాలు మొదలుపెట్టామని, వారం రోజుల్లోగా ఉపాధ్యాయుల కొరత లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఒగ్గు రాజేశం, మామిడాల మహేష్, కోట మల్లేశం, యేన్నంరవి, కాసారపు సాగర్, లగిశెట్టి ప్రసాద్, తదితరులు ఉన్నారు

# మాజీ ఎంపీటీసీ కి సన్మానం



**ఇబ్రహీంపట్నం , జూలై 10 ,(జనం సాక్షి)** ఇటీవల పదవి కాలం పూర్తి చేసుకున్న ఎంపీటీసీ దంప తులను గ్రామపంచాయతీ సభ్యుల ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ మేరకు మండలంలోని ఎర్దండి గ్రామంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు బసెట్టి రాధా గణేష్ లను మాజీ సర్పంచ్ ఉప సర్పంచ్ లు జిపి సిబ్బందితో కలిసి, సాలువాతో సన్మానించి , మెమొంటోను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదు సంవత్సరాల పదవీకాలంలో ఎలాంటి విభేదాలు లేకుండా అందర్నీ కలుపుకొని ముందుకు సాగారని కొనియాడారు. అనంతరం మాజీ ఎంపిటిసి మాట్లాడుతూ ఐదు సంవత్సరాల పదవీకాలం పూర్తి చేయుటకు సహకరించిన గ్రామ సర్పంచ్ , ఉప సర్పంచ్ , కార్యదర్శి , సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కల్లెడ లక్షణ గంగాధర్ , మాజి ఉపసర్పంచ్ శేఖర్ , కార్యదర్శి మనోజ్ కుమార్ , హెల్త్ సూపర్వైజర్ ఉషారాణి , ఏఎన్ఎం రాజేశ్వరి , ఎం ఎల్ హెచ్ వి డాక్టర్ రూపేష్ , జిపి సిబ్బంది నిరటి రతన్ , సేర గంగాధర్ , ఆశాలు వనిత శారద, అంగన్వాడీలు మానస , వివో గాయత్రి , విజయ , గుర్రల నరసయ్య , తిరుపతి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# నిలువెత్తు నిజాయితీపరుడు కేకే మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ముస్తాబాద్ జులై 10 ( జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో సిరిసిల్ల ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా రోగులకు పండ్లు పంపించడం జరిగింది మండలంలో వివిధ గ్రామాలలో దేవాలయాల్లో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి గుండం నరసయ్య మాట్లాడుతూ నిలువెత్తు నిజాయి తీపరుడు కేకే మహేందర్ రెడ్డి, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి ఉద్యమం కోసం తన జీవితాన్ని పూర్తి గా అంకితం చేయడం జరిగింది ఇలాంటి పదవులు ఆశించకుండా ప్రజల కోసమే పనిచేసిన ఏకైక నాయకులు ఎవరంటే కేకే మహేందర్ రెడ్డి అని అన్నారు, ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గజ్జల రాజు, మాజీ ఎంపిటిసి గుండెలు శ్రీనివాస్, పెద్దిగారు శ్రీనివాస్ హెచ్చి బాల్రెడ్డి వెలుమల రాంరెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ అంజన్నరావు తలారి నర్సింలు అగుల్ల రహస్యం శీల ప్రశాంత్ డీటీ నర్సింలు ముచ్చర్ల శ్రీనివాస్ దేవి రెడ్డి సాదులపప్ప రంజాన్ నరేష్ మృతుడి భాను గారికి కరుణాకర్ జగన్ నరేష్ తాళ్ల విజయ్ కొప్పు రమేష్ ఏనుగు వేణు, ఎల్సాని దేవయ్య, బాల్సాని శ్రీనివాస్ గౌడ్ మామిడి లంజనేయులు, మచ్చ కొండయ్య వివిధ పార్టీ కార్యకర్తల అభిమానులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# జీఎం కార్యాలయం ముందు మూడో రోజు రిలే నిరాహార దీక్షలు

## కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాసే విధంగా దొంగ చట్టాలను నిలినివేయాలి

## బీజేపీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఏఐటీయూసీ నాయకులు



**యైటింక్లయిన్ కాలని జూలై 10 (జనంసాక్షి):** ఆర్జీ-2 ఏరియాలో కేంద్ర ప్రభుత్వం సింగరేణికి సంబందించిన బొగ్గు బ్లాకులను కార్పోరేట్ సంస్థలకు కొమ్ము కాసే విధంగా దొంగ చట్టాలను రూపొందిస్తుందని వాటిని వేంటనే నిలిపివేయాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం జీఎం కార్యాలయం ముందు మూడోరోజు రిలే నిరాహార దీక్షల్లో వారు పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనులు వేలం వేయడాన్ని వెంటనే మానుకోవాలని, ఎంఎండీఆర్-2015 ప్రకారం నామినేషన్ పద్ధతిలో తెలంగాణ బొగ్గు బ్లాకులు సింగరేణికే ఇవ్వాలని, మూడోసారి గెలిచిన కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అనేక కార్మిక వ్యతిరేక విధానాలను చేపట్టి, కార్పోరేట్ సంస్థలకు కొమ్ము కాసే విధంగా దొంగ చట్టాలను రూపొందిస్తుందని తెలిపారు. ఈ తప్పుడు కార్మిక వ్యతిరేక విధానాలను మాని మన తెలంగాణలోని బొగ్గు గనులను సింగరేణి కేటాయించాలని లేనిపక్షంలో ఈనెల 18వ తారీకు హైదరాబాదులో నిర్వహించే గనుల వేలాన్ని అడ్డుకుంటామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఎల్. ప్రకాష్, కే. రాజారత్నం, జీగురు రవీందర్, ఎజ్జ రాజయ్య, చిట్టంపల్లి మహేందర్, మోటాపలుకుల మహేందర్, ఆంజనేయులు, రాజేంద్రప్రసాద్, బీ. శ్యాంసన్, పిడుగు రమేష్, నసీముద్దీన్ ఖాన్, పోషన్న, కొయ్యాడ వేణు, ఇమ్రాన్ పాషా, మురళి, రమేష్, ప్రసాద్, వెంకటేష్,శ్రీను, శ్రీనివాస్, తిరుపతి, రాజ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, ఆకుల మహేందర్, రమేష్ బాబు, ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

# వస్త్ర పరిశ్రమను సంక్షోభం నుండి గట్టెక్కించాలి

## సిపిఐ పట్టణ కార్యదర్శి పంతం రవి



**సిరిసిల్ల టౌన్ జూలై 10 (జనం సాక్షి)** పవర్ లూం వస్త్ర పరిశ్రమ సమస్యలను పరిష్కరించి కార్మికులను ఆత్మహ త్యల నుండి కాపాడాలని సిపిఐ పట్టణ కార్యదర్శి పంతం రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిరిసి ల్లలోని సి,పి,ఐ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వస్త్ర పరిశ్రమలో గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షోభం ఏర్పడి ఆరు మాసాలుగా ఉపాధి లేక నేత కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, సుమారు 30 వేల కార్మిక కుటుంబాలు రోడ్డున పడ్డా సంబంధిత శాఖా మాత్యులు ఇంతవరకు స్పందించడం లేదన్నారు, కనీసం ఆత్మహత్యల కుటుంబాలను పరామర్శించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు, ఇక్కడి కార్మిక సంఘాలు, ఆసాముల సంఘాలు, యాజమాన్యాలు అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వానికి, సంబంధిత మంత్రికి జిల్లా ఇంఛార్జికి వినతి పత్రాలు ఇచ్చినా దాటవేసే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇక్కడి కార్మికులతో, ఆసాములతో, యజమానులతో సమీక్ష నిర్వహించి సమస్యలను పరిష్కరించాలన్నారు, సీఎం రేవంత్ రెడ్డి సిరిసిల్ల నేతన్నలపై దృష్టి కేంద్రీకరించి వస్త్ర పరిశ్రమను సంక్షోభం నుండి గట్టెంకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు అజ్జు వేణు, ఎనగంటి, రాజు, సోమ నాగరాజు, గంధం సదానందం తదితరులు ఉన్నారు

# ఆయిల్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన తుమ్మేటి సమ్మిరెడ్డి



**జమ్మికుంట, జులై 10 (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్ కార్పొరేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ గా జంగా రాఘవ రెడ్డి నియమితులైన రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ,ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మే టి సమ్మిరెడ్డిలు వారిని మరా ్యద పూర్వ క ముగా కలిసి హృద య పూర్వక శుభాకాం క్ష లు తెలియజేశారు.

# సీ సీ రోడ్డు పనులు ప్రారంభం

**ఇబ్రహీంపట్నం , జులై 10,(జనం సాక్షి)** మండలం లోని ఎర్దండి గ్రామంలో సి డి పి నిధుల రూ 1 లక్ష 50 వేల రూ 40 మీటర్ల రోడ్డు వేస్తున్నట్లు తెలిపారు. నాయకులు కల్లెడ గంగాధర్ , ,తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట నాయిని చెరువు దగ్గర ఘనంగా వనమహోత్సవ కార్యక్రమం



**జమ్మికుంట, జులై 10 (జనం సాక్షి)::** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని నాయిని చెరువుకు ఇరువైపులా ఉన్నటువంటి కాళీ ప్రదేశంలో మున్సిపల్ ఛైర్మెన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు , కమీషనర్ మహమ్మద్ అయాజ్ ల ఆధ్వర్యంలో సుమారు 300 మొక్కలను నాటి వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి, పట్టణ సుందరీకరణకు తోడ్పడాలని అన్నారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలో చేత్తను సేకరించేందుకు రెండు ట్రాక్టర్ లను, నీటి సరఫరాకు ఒక ట్యాంకర్ ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ వైస్ ఛైర్మెన్ దేశిని స్వప్న కోటి, మేనేజర్ భూపాల్ రెడ్డి ,్ , వార్డు కౌన్సిలర్లు, సీఎల్ ఆర్పీలు, ఆర్పీలు, ఒబిలు తదితరులు పాల్గొన్నారు.

## కేకే మహేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**సిరిసిల్ల టౌన్ జులై 10 ( జనం సాక్షి)** ప్రత్యేక తెలంగాణ కోసం అహర్నిశలు శ్రమించి రైత న్నల నేతన్నల పక్షాన ఉంటూ వారి సంక్షేమాభివృద్ధి కోసం కృషి చేస్తున్న వ్యక్తి కే,కే, మహేందర్ రెడ్డి అని పలువురు పట్టణ కాంగ్రెస్ నాయకులు అన్నారు. సిరిసిల్లలోని గాంధీ చౌక్ లో ఆయన పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేకే మహేందర్ రెడ్డి రైతు బిడ్డనే కాదు, ప్రజల కష్టనష్టాలు తెలిసిన వ్యక్తి అని కొనియాడారు, ఆయన మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, గడ్డం నరసయ్య, ఎల్లె లక్ష్మీనారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు, మ్యాన ప్రసాద్, కామునివనిత ,వెలుముల స్వరూప, వైద్య చందన తదితరులు పాల్గొన్నారు.

## చీరలు, పండ్లు పంపిణీ



**సిరిసిల్ల టౌన్ జులై 10 (జనం సాక్షి)** సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శ్రీనివాస చారిటబుల్ ట్రస్ట్ లోని మహిళలకు చీరలు, పండ్లు పంపిణీ చేయడం జరిగిందని సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు మడుపు శ్రీదేవి తెలిపారు. బుధవారం కే,కే, మహేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శ్రీనివాస చారిటబుల్ ట్రస్టు లోని మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మడుపు శ్రీదేవి మాట్లాడుతూ కేకే మహేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీకి అనేక సేవలు అందించారని, పార్టీని ముందుకు నడిపించిన వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జలగం ప్రవీణ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వెలుముల స్వరూప, ఆడెపు చంద్రకళ, ఎల్లె లక్ష్మీనారాయణ, మ్యాన ప్రసాద్, కోడం అరుణ ,కోడం సుధా, రమాదేవి తదితరులు పాల్గొన్నారు

## పవర్ లూమ్ లకు 10 హెచ్. పీ.ల వరకే పవర్ సబ్సిడీ

### సెస్ పరిపాలక సంచాలకులు శ్రీనివాస్ రెడ్డి




**సిరిసిల్ల టౌన్ (జనం సాక్షి) జులై 10,** రాజన్న సిరిసిల్ల లోని సెస్ పరిధిలోని పవర్ లూమ్ ల యజమానులు తమ పవర్ లూమ్స్ నకు ఒకటి కన్నా ఎక్కువ సర్వీస్ కనెక్షన్ (మీటర్) లు కలిగియుండి అందులో నుండి ఒకటి లేదా రెండు సర్వీస్ కనెక్షన్లు (మీటర్లు) పవర్ లూమ్స్ నకు వాడుకొని మిగిలిన వాటిని తిరిగి సంస్థకు వాపసు చేయాలని సెస్ పరిపాలక సంచాలకులు శ్రీనివాస్ రెడ్డి బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. వాపసు చేసే సర్వీస్ కనెక్షన్లపై ప్రస్తుతం బకాయి రూపాయలు చెల్లించి వాటిని సరెండర్ చేసుకోవచ్చని వివరించారు. ఒక్కో వాటిపై కేటగిరి మార్పు వల్ల బ్యాక్ బిల్లింగ్ ఏమైనా వుంటే అట్టి బకాయిల పై తమ అధీనంలో వుంచుటకు సర్వీస్ కనెక్షన్ పైకి మార్చి తాత్కాలికంగా బకాయి చూపిస్తామని స్పష్టం చేశారు. బకాయిలపై తర్వాత ఏ నిర్ణయం తీసుకున్నా అట్టి నిర్ణయం సెస్ సంస్థ వినియోగదారులు కట్టుబడి ఉండాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఇక పై సర్వీస్ కనెక్షన్ వాడుకోబడని మీటర్ల పై తదుపరి బిల్లు రాకుండా, ప్రస్తుతం మిగిలిన సర్వీస్ కనెక్షన్ 10 ఎచ్పి లోపల వాడుకున్నట్లయితే సబ్సిడి కి అర్హులుగా ఉండడం కోసం చేనేత కార్మికులకు లాభము అయ్యేలా ఉండడం కోసం ఈ నిర్ణయం పాలక వర్గం చేసిందని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకునే వారు సంబంధిత టౌన్ 1, 2, ఏఏఈలు, ఏఏఓలను సంప్రదించాలని పరిపాలక సంచాలకులు శ్రీనివాస్ రెడ్డి సూచించారు.

## గీట్ల జనార్దన్ రెడ్డి కి నివాళులర్పించిన పుట్ట మధు

**మంథని, (జనంసాక్షి)** : బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన చరిత్ర స్వర్గీయ గీట్ల జనార్దన్ రెడ్డికే ఉందని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అన్నారు. మంథని పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ లో మాజీ ఎమ్మెల్సీ గీట్ల జనార్దన్ రెడ్డి జయంతి సందర్భంగా వారి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంథని లో గీట్ల జనార్దన్ రెడ్డి విగ్రహం పెట్టడానికి ప్రత్యేకత ఉందని మంథని నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారని తను భవిస్తున్నని అన్నారు. మంథని లో మహనీయుల విగ్రహాలు పెట్టడానికి ఒక ఆశయం, ఆకాంక్ష ఉన్నదని ప్రజలకు తెలియజేశారు. గీట్ల జనార్దన్ రెడ్డి విగ్రహం పెట్టడానికి మన ప్రాంతం నుంచి మొదటి ఎమ్మెల్సీ, వ్యక్తిగా రైతులకు గుర్తు ఉండాలని ఆయన విగ్రహం పెట్టడం జరిగిందని తెలిపారు.

## పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తాం

### బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి



**మంథని, (జనంసాక్షి)** : పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తాం అని బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని రాంరెడ్డి కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన మంథని అసెంబ్లీ స్థాయి ముఖ్య నాయకుల సమావేశకి ముఖ్య అతిథిలుగా జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్, కాటారం మాజీ జడ్పీటీసీ చల్ల నారాయణ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్టంలో అధికారం లో ఉన్న కాంగ్రెస్ పార్టీకి దీటుగా పార్లమెంట్ లో ఎన్నికల్లో సంచలన తీర్పు ఇచ్చిన కార్యకర్తలకు, ప్రజలకు ధన్యవాదములు, కష్టపడి పని చేసిన ప్రతి నాయకులకు సముచిత స్థానం కల్పిస్తాం, అసెంబ్లీ ఎన్నికల్లో కంటే పార్లమెంట్ ఎన్నికల్లో మంథని ప్రాంతంలో మరింతగా పుంజుకున్నాం, రానున్న బీజేపీ పార్టీ రాష్ట్ర లో అన్ని నియోజకవర్గలలో ఎంపీ, ఎమ్మెల్యే లుగా విజయం సాధిస్తాం, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ లు జుట హామీలు కాంగ్రెస్ నాయకులను కార్యకర్తలు నిలదీయండి, నిత్యం ప్రజల పక్షాన పోరాటం చేయండి దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ వెంకటేష్ గౌడ్, కో -కన్వీనర్ గుండబోయిన లక్ష్మణ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ కొండపాక సత్య ప్రకాష్ , అసెంబ్లీ కన్వీనర్ మల్కామోహన్ రావ్, కో కన్వీనర్ నాంపల్లి రమేష్ అన్ని మండలల అధ్యక్షులు, ఇంచార్జ్ లు పాల్గొన్నారు.

## గ్రూప్-2, గ్రూప్-3 ఉచిత కోచింగ్ ప్రారంభం

**నిజామాబాద్, బ్యూరో, జులై 10(జనంసాక్షి) :** నిజామాబాద్ జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని అహ్మదీ బజార్‌లో గల ఉర్దూ ఘర్ లో గ్రూప్ -2, గ్రూప్ -3 అభ్యర్థులకు ఉచిత కోచింగ్ తరగతులు ప్రారంభం అయ్యాయని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి తెలిపారు. గ్రూప్-2 లో 783 పోస్టులు, గ్రూప్-3 లో పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయనుందని, వీటికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిపుణులైన అధ్యాపకుల ద్వారా గ్రూప్స్ పరీక్షల శిక్షణ అందించబడుతోందని తెలిపారు. శిక్షణ తరగతులు ప్రతిరోజు ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు (45) రోజుల పాటు కొనసాగుతాయని తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం ఫోన్ నంబర్లు: 99489-56994, 97003-51786 లకు సంప్రదించాలని సూచించారు.

### ముస్తఫానగర్‌లో మోటార్ ఐస్‌బోర్ ఏర్పాటు



**రామగుండం, జనంసాక్షి** :రామగుండం హౌసింగ్ బోర్డ్ ఒకటవ డివిజన్‌లో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ చొరవతో ముస్తఫా నగర్‌లో ప్రజల కోరిక మేరకు మోటార్ ఐస్‌బోర్ వేయించారు.బస్తీ ప్రజలు ఎమ్మెల్యేకు కృత జ్ఞతలు తెలిపారు.ప్రజా పాలనలో భాగ ంగా రామ గుండం ఒకటవ డివిజన్ ముస్తఫానగర్‌లో డివిజన్ బాట కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటి స్థానిక ప్రజల కోరిక మేరకు మోటర్ ఐస్ బోర్ వేయించడం జరిగింది ఈ సమస్యను పరిష్కరించినందుకు ఒకటో డివిజన్ ముస్తఫా నగర్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే రాజ్‌ఠాగూర్ మక్కాన్‌సింగ్‌కు ధన్యవాదాలు తెలిపారు .అదేవిధంగా మాజీ కార్పొరేటర్ మొహమ్మద్ నస్రీన్ బేగం, మైనారిటీ నాయకులు తఫిక్, డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.

### బాధిత కుటుంబాలను పరామర్శించిన దుద్దిల్ల శ్రీనుబాబు

**రామగిరి, జనంసాక్షి** :రామగిరి మండలం సెంటెనరికాలనీలోని పాత్రికేయులు శ్రవణ్‌కుమార్ మాతృమూర్తి అనారోగ్యంతో ఇటీవల మరణించారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు బానోత్ పరంగి భర్త రాజు ఇటీవల రోడ్ యాక్సిడెంట్‌లో మరణించగా విషయం తెలుసుకొని సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని దుద్దిల్ల శ్రీనుబాబు.పాల్గొన్నారు.

## తాసిల్దార్ కు వినతి పత్రం ఇచ్చిన ఆశ వర్కర్లు



**సైదాపూర్ జనం సాక్షి) 10**తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ దూలం మంజులకు వినతి పత్రం అందజేసిన ఆశా వర్కర్లు ఈఎస్ఐ పిఎఫ్ చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని, కనీస వేతనం 26 ,000 రూపాయలు చెల్లిం చాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్ రద్దు చేయాలని సంస్థల ప్రైవేటు కరణ ఆపాలని, ప్రభుత్వ ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్ర మంలో తెలంగాణ బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి పళ్ళ తిరుపతి,పున్నం రామ్మూర్తి, రుద్రారపు శ్రీధర్, ఆశా వర్కర్లు గుంటి పద్మ,శ్యామల, స్వరూప, రాణి, సుజాత, స్వప్న, లలిత,తదితరులు పాల్గొన్నారు.

### మొక్కలు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్పర్సన్



**మంథని, (జనంసాక్షి) :** వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు బోయిన్ పేట్ లో బుధవారం మంథని మున్సిపల్ చైర్పర్సన్ పెన్రు రమ సురేష్ రెడ్డి చేతుల మీదుగా ఇంటింటికి పండ్ల మొక్కలు, పూల మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో 5 వ కౌన్సిలర్ నక్క నాగేంద్ర-శంకర్, వార్డు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## కోడిగుడ్లు, నిత్యవసర సరుకులను ప్రభుత్వమే సరఫరా చేయాలి

### ఎండీఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు తోపునూరు చక్రపాణి



**బోధన్, జులై 10 ( జనంసాక్షి ) :** గత ఐదు నెలల నుండి బిల్లులు రాక మధ్యా హ్న భోజన కార్మికులు చాలా ఇబ్బంది ఎదురుకుం టున్నారని అందువల్ల ప్రభుత్వమే కోడిగుడ్లు, నిత్యావసర సరుకులను సరఫరా చేయాలని మధ్యాహ్న భోజన కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తోపునూరు చక్రపాణి డిమాండ్ చేశారు. బుధవారం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని బోధన్ మండల విద్యాశాఖ అధికారి నాగనాథ్ కు వినతి పత్రం అందించారు. ఇచ్చిన మాట ప్రకారంగా 10000 రూ లు వేతనం ఇవ్వాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, కార్మికులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కోడిగుడ్డుకు ప్రభుత్వం నుంచి ఐదు రూపాయలే వస్తున్నాయని, రాగి జావా చేసినందుకు ఏమి ఇవ్వడం లేదని అందువల్ల రాగిజావాకు రెండు రూపాయల స్లాబ్ రేటు గాని లేదా కోడిగుడ్లు ప్రభుత్వంగానే సప్లై చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షురాలు రూప, ఉమ, శ్యామ్ రావు, లక్ష్మి కార్మికులు పాల్గొన్నారు.